శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఆత్మకూరుకు ఐకాన్‌గా మున్సిపల్ బస్టాండ్



**ఆత్మకూరు,జూన్19ప్రభాతవార్త:** దివంగత మంత్రి , తమ సోదరుడు మేకపాటి గౌతంరెడ్డి ఆశించిన మేరకు ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా మున్సిపల్ బస్టాండ్‌నిర్మాణం సాగిందని, మన ఆత్మకూరు అభివృద్ధికి తొలి అంకం పడిందని, ఇది పారిశ్రామికంగా అభివృది చెందుతున్న మన మున్సిపాల్టీకి ఓ ఐకాన్‌గా నిలుస్తుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎంజిఆర్ ఫౌండేషన్ నిధులతో పూర్తిచేసిన మున్సిపల్ బస్టాండ్ నిర్మాణాన్ని ఆయన జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి 23న ప్రారంభించనున్న మున్సిపల్ బస్టాండ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించి నాయకులతో చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 23న ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్ ప్రారంభించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి తలపెట్టి అకాల మరణంతో ప్రతిపాదనలతో నిలిచిపోయిన ఈ బస్టాండ్ నిర్మాణం 3.49కోట్ల కాగా చుట్టూ డ్రైనేజీ, బాత్‌రూములు , ఇతర ఏర్పాట్లకు 80లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. మొత్తం 4.50 కోట్ల రూపాయలతో ఈనిర్మాణం పూర్తయిందన్నారు. ఆత్మకూరు ప్రజల సౌకర్యార్థం ఈ బస్టాండ్ నిర్మాణం పూర్తి గా ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్మాణం జరిగినట్లు 8బస్‌బేలు, 31షాపులతో నిర్మాణం పూర్తిచేశామని అందరికి ఉపయోగకరకంగా ఉండడమే కాక అభివృద్ధికి ఇక్కడ ఇక్కడి నుండి ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో వాటర్‌ప్లాంట్ల నిర్మాణంతోపాటు నిలిచిన అదాని వాటర్ సప్లైని 60లక్షలతో పూర్తిచేస్తామన్నారు. మున్సిపల్ పరిధిలో 12కోట్ల నిధులతో మంజూరుచేసిన సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేయవచ్చుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఆత్మకూరు మున్సిపాల్టీ 60వేల జనాభాకు అనువుగా ఉండేలా నగరం రూపరేఖలు మార్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నా మన్నారు. బస్టాండ్ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ లు డాక్టర్ కె.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కొండా వెంకటేశ్వర్లు, మర్రిపాడు వైసిపి మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రలను అభినందించిన కలెక్టర్




**నెల్లూరు కార్పొరేషన్,జూన్19,ప్రభాతవార్త** జిల్లాలో ఆరోగ్య మిత్రలుగా మంచి సేవలు అందించిన ఇద్దరిని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అభినందించారు. ఈ మేరకు సీఈవో,వైయస్సార్ హెల్త్ కేర్ ట్రస్ట్ నుండి పంపిన 5వేల రూపాయల చెక్కులను,ప్రశంసా పత్రాలను కలెక్టర్ సోమవారం తిక్కన ప్రాంగణంలోని ఆ ఇద్దరికీ అందజేశారు. వైద్య అవసరాల కోసం వచ్చే పేద ప్రజలకు ఆరోగ్య మిత్రలు అందరూ మంచి సేవలు అందించి ప్రజల,ప్రభుత్వ మన్ననలు పొందాలన్నారు. నెల్లూరు జిజిహెచ్‌లో ఆరోగ్య మిత్రగా పనిచేస్తున్న దీప్తికి ఏప్రిల్ నెలకుగాను కావలి పట్టణంలోని కందుకూరు ఆసుపత్రిలో ఆరోగ్య మిత్రగా పనిచేస్తున్న శిరీషకు నెలకు గాను పనితీరును పరిగణలోకి తీసుకుని సీఓ హెల్త్‌కేర్ ట్రస్ట్‌వారు వీరిద్దరినీ సేవా మిత్రలుగా గుర్తించి,ఒక్కొక్కరికి 5వేల రూపాయలు చుక్కు,ప్రశంసా పత్రాలను కలెక్టర్ చేతులమీదుగా అందించడం జరిగిందని హెల్త్‌కేర్ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,పెంచలయ్య,డిసిహెచ్ఎస్ రమేష్ పాల్గొన్నారు.

## పెంచలస్వామి నిత్య అన్నదానానికి రూ.2,02,232 విరాళం

**పెంచలకోన(రాపూరు),జూన్19ప్రభాతవార్త**ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి రూ.2,02,232 విరాళాన్ని స్వామి వారి భక్తులు సోమవారం ఆందజేశారు. అన్నమ్య జిల్లా , రాజంపేట మండలం, నూనేవారిపల్లి గ్రామానికి చెందిన స్వామి భక్తులు బొర్రా ఓబుల్ రెడ్డి, వారి ధర్మపత్నీ నారాయణమ్మలు ఈ విరాళాన్ని ఆలయ సిబ్బందికి ఆందజేశారు. స్వామి వారి అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు ఆలయ సిబ్బంది, స్వామి వారి చిత్రపఠంతో పాటు, తీర్థప్రసాదాలను ఆందజేశారు.

## గుండవోలులో భూమలు పరిశీలించిన టిటిపి ఎస్.డి.సీ

**రాపూరు,జూన్19ప్రభాతవార్త** మండలంలోని గుండవోలు గ్రామంలో భూములను తెలుగుగంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజా రమేష్ ప్రేమ్ కుమార్ సోమవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన పింగాణీ పెంచల రెడ్డి అనే వ్యక్తి తనకు పరిహారం చెల్లించాలని కోర్టుకు వెల్లడంతో కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్‌డిసీ గ్రామంలో పర్యటించి సర్వే నెం. 478 లో వున్న 7.06 ఎకరాల భూమిన పరిశీలించారు. అనంతరం రాపూరులోని రెవెన్యూ కార్యాలయానికి చేరుకోని ఈ భూములకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద న్యాయ స్థానం ఆదేశాల మేరకు సంబందింత భూమిన పరిశీలించి వాటి రికార్డులు పరిశీలించామని ఇందుకు సంబందించిన నివేదికను గౌరవ న్యాయస్థానానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈయన వెంట డిప్యూటీ తహశిల్దార్ జమీర్ వున్నారు.

## చిన్నపిల్లల వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**అల్లూరు, జూన్ 19 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చిన్నపిల్లల వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని పిహెచ్‌సి డాక్టర్ నవీన్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ఇస్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చిన్న పిల్లల వైద్య నిపుణులు విచ్చేసి చిన్న పిల్లలకు వుండే ఆరోగ్య సమస్యలు, పోషకాహార లోపం కానీ శారీరక ఎదుగుదలలో లోపం వున్నా కూడా పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ వైద్యశిబిరం ఐసిడిసి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో నిర్వహిస్తున్నామని ఈ శిబిరాన్ని చుట్టుపక్కల ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నవీన్‌కుమార్ తెలిపారు.

## 17మంది పిల్లలు ఎంపిపిఎస్ స్కూల్లో చేరిక




**ముత్తుకూరు,జూన్19,ప్రభాతవార్త** బలిజపాలెం అంగన్వాడీ స్కూల్ నుంచి ఒక్కరు కూడా ప్రైవేటు స్కూలో జాయిన్ కాకుండా 17మంది పిల్లలు ఎంపీపీఎస్ స్కూల్లో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ అధికారు పాల్గొనటం జరిగింది. అలాగే అంగన్వాడీ సూపర్‌వైజర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొ న్నారు.

## పేదింట్లో మెరిసిన చదువుల తల్లి



**ముత్తుకూరు,జూన్19,ప్రభాతవార్త** ముత్తుకూరు గ్రామపంచాయతీకి చెందిన బూదూరు కృష్ణమోహన్,నాగమణి దంపతుల పెద్దకుమార్తె బూదురు కృష్ణగాయత్రి ఏపీ పిజిఈ సెట్‌లో స్టేట్ 5వ ర్యాంక్ సాధించింది. ఇటీవల ఆమె పులివెందులలోని కాలేజీ ఆఫ్ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ బ్యాచిలర్ కోర్స్ పూర్తి చేసి పీజీ విద్యాభ్యాసానికి ఏపీ పిజిఈసెట్ పరీక్షలు రాయగా ఆదివారం విడుదలైన ఫలితాల్లో స్టేట్ 5వ ర్యాంక్ సాధించారు. మా తల్లిదండ్రులు కూలీ నాలీ చేసుకుని చదివించి పెద్ద చేసి మిమ్మల్ని ఈ స్థాయి చేర్చినందుకు వాళ్ల రుణం తొందరగా తీర్చుకుంటానని సందర్భంగా గాయత్రి తెలిపారు. పిజిపూర్తి చేసి ఏదైనా గవర్నమెంట్ ఉద్యోగం సంపాదించే లక్ష్యమే అని తెలిపారు.

# నాడు-నేడు రెండో విడత పెండింగ్ పనులు పూర్తిచేయాలి



నెల్లూరు కార్పొరేషన్,జూన్19,ప్రభాతవార్త జిల్లాలో జరుగుతున్న మనబడి,నాడు-నేడు రెండోవిడత పెండింగ్ పనులను ఈ వారం చివరికల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ విసి హాల్లో ఎంపీడీవోలు,ఎంఈఓలు,ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ వెల్ఫేర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాడునేడు పనుల వారాంతపు ప్రగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ నాడు-నేడు రెండో విడత ఎంపికైన పాఠశాలల్లో ప్రధానంగా మరుగుదొడ్లు, వంటగదులు,అదనపు తరగతిగదులు,పెండిగ్ పనులు,మేయర్,మైనర్ రిపేర్లు ఈ వారం చివరికల్లా పూర్తిచేయాలని లేకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఎక్కడా కూడా సిమెంట్ గడ్డకట్టి వృధా కాకుండా త్వరితగతిన వినియోగించుకోవాలన్నారు. జూనియర్ కాలేజీల్లో కూడా నాడునేడు పనులను పురోగతిపై సమగ్ర శిక్షణ ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఐఎఫ్‌బి ప్యానల్స్,స్మార్ట్ టీవీకి సంబంధించి వైరింగ్,ఎలక్ట్రికల్ సామాగ్రి మొదలైనవి కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి ఒక్క పాఠశాలలో జగనన్న గోరుముద్ద మెనూను ఎక్కడా లోటుపాట్లు లేకుండా అమలు చేయాలని,ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కల్పించి,విద్యార్థులందరూ పాఠశాలల్లో భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని నాడునేడు పనుల పురోగతి,జగనన్న విద్యా కానుక పంపిణీ,పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, అటెండెన్స్‌పై ఎంఈఓలు, ఎండీవోలు, ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి,ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఎస్ఈలు రంగవరప్రసాద్, అశోక్‌కుమార్, ఏపీఈడబ్ల్యూఐడిసి ఈఈ హనుమంతురావు తదితరులుపాల్గొన్నారు.

# వేసవిలో ఉపాధి పనులను సద్వినియోగపరచుకోవాలి



**వింజమూరు,జూన్19ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాది పనులను గ్రామీణ పేదలను ఆర్థికపరిపుష్టి చేసేందుకు వేసవిలో కూలీలకుగరిష్ట వేతనంగా 275రూపాయలు పొందేలా చేపట్టిందని జిల్లాలోని ఉపాదికూలీలు సద్వినియోగపరచుకోవాలని ఎపిడి ఆర్.గాయత్రీదేవి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కాటేపల్లిలో జరుగుతున్న ఉద్యానవన పంటల పనులను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి మంజూరైన ఉద్యానవన పంటల పనులను రైతులు ప్రారంభించాలన్నారు. ముందుగా వారు దరఖాస్తు చేసుకున్న పంటలకు తగిన విధంగా భూమిని సిద్ధం చేసి ఉంచాలన్నారు. కాటేపల్లిలో మంజూరైన చిన్న నిమ్మచెట్లుకు ఫిట్టింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తే మొక్కలను సకాలంలో అందజేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఊరిలోనే పనులు కల్పించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. తగిన విధంగా కూలీ అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వేసవిలో మంచి వేతనం పొందాలన్నారు. మండలంలో ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారు ఇప్పటివరకు పేర్లు నమోదు కాకుంటే వారి పేర్లను ఉపాదిహామీ సిబ్బంది నమోదుచేసి వారికి పని కల్పించాలన్నారు. మండలంలో 9662జాబ్‌కార్డులు న్నాయని, ప్రస్తుతం 5300మంది పనులకు హాజరవుతున్నారన్నారు. 100రోజులు పూర్తిచేసుకున్నతర్వాత మిగిలిన వారికి పని కల్పించాలన్నారు. ప్రతి రోజు మండలంలో 4వేల మంది పనిజరిగే లా చూడాలన్నారు.

**సిబ్బంది పై ఎపిడి ఆగ్రహం**

జిల్లా ఉన్నతాధికారులు ఉపాది పనుల పర్యవేక్షణకు వస్తున్నప్పటికీ మండలంలోని ఎపిఒ విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఎపిఒపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాదిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించకపోతే గుణపాఠం చెబుతాం




**సైదాపురం జూన్ 19 ప్రభాతవార్త** ఎస్‌సి వర్గీకరణకు సంబందించి వచ్చే పార్లమెంట్ సభలలో చట్టబద్దత కల్పించకపోతే కేంద్రానికి గుణపాఠం చెబుతామని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ హెచ్చరించారు. ఎస్‌సి వర్గీకరణ బిల్లుపై రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా సైదాపురంలో వెంకటగిరి నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జి మంగలపూరి సురేష్‌మాదిగ ఆధ్వర్యంలో ఎంఎస్‌పి,ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులతో సోమవారం సాయి ంత్రం సన్నాహాక సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మందాకృష్ణ మాదిగకు ఎంఆర్‌పిఎస్‌నాయకులు ,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆయన డాక్టర్ బిఆర్ అంబేద్కర్,బాబు జగజ్జీవన్‌రావు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతు వచ్చే పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలోనే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నా మాదిగలకు రిజర్వేషన్లు అందడం లేదని తెలిపారు. అదే విధంగా ఎస్‌సి వర్గీకరణకు సంబందించి బారతదేశంలో జరిగిన విధంగా త్వరలోనే చలో హైదరాబాద్ కార్యక్రమానికి లక్షలాది మంది మాదిగలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిక్షాల మాదిగ,రాష్ట్ర కార్యదర్శి శేషు మాదిగ,గొల్లపల్లి శ్రీనివాస్‌యాదిగ, మందాపెంచలయ్యమాదిగ, పల్లిపాటి రవిమాదిగ, విజయలక్ష్మి, మనిషా పాల్గొన్నారు.

## ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా బదిలీల నిర్వహణ

**నెల్లూరు అర్బన్,జూన్ 19,ప్రభాతవార్త** జిల్లాలోని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 5, పంచాయతీ కార్యదర్శి గ్రేడ్6 డిజిటల్ అసిస్టెంట్లను బదిలీల కొరకు ఇతరుల క్యాటగిరిలో బదిలీల ధరఖాస్తు చేసుకున్న వారికి మరియు గత కౌన్సిలింగ్ నందు ఖాలీలోని కారణంగా బదిలీలు కాని వారికి 20.06.23జిల్లా పరిషత్ మీటింగ్ జరగనున్న ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించబడునని ఓ ప్రకటనలో తెలిపారు. సదరు కౌన్సిలింగ్‌కు పంచాయతీ కార్యదర్శి గ్రేడ్5 ఉదయం 10గంటలకుగ్రేడ్6 మధ్యాహ్నం 2గంటలకు సంబంధితకరణ పత్రముతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 46మండలాల మండలపరిషత్ అభివృద్ధి అధికారులకు తెలియజేస్తూ డిపిఓ ఎం.సుస్మిత రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## 41వ డివిజన్లో సీసీరోడ్డుకు శంకుస్థాపన



**నెల్లూరు సిటీ,జూన్19,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ 41వ డివిజన్లోని మనుమసిద్ధి నగర్ సాయి సంజీవిని అపార్మెంట్ సమీపంలో 20లక్షల రూపాయలతో సిసిరోడ్లు,డ్రైన్‌క నిర్మాణ పనులను సోమవారం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 41వ డివిజన్లో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. లేఅవుట్లు వేసిన వారు సౌకర్యాల గురించి పట్టించుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు వేయాలని నుడా చైర్మన్,కార్పొరేషన్ కమిషనర్‌లను ఆదేశించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా,వైద్యానికి ప్రాధన్యతనిస్తూ కృషి చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అందరి సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. వాలంటీర్లకు అభినందన పత్రాలు అందజేశారు. విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి,స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి,బాబ్జి,సుతారాం సురేష్,కార్పొరేటర్లు అవినాష బొబ్బల కోటేశ్వర్‌రెడ్డి,సుబ్బారెడ్డి,పవన్‌కుమార్‌రెడ్డి,హరిబాబు యాదవ్,శరత్‌చంద్ర,అల్లాబక్షు,వైసీపీసేవాదళ్ అధ్యక్షులు సుధీర్‌రెడ్డి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రిపాడు జెడ్పిహైస్కూల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే మేకపాటి,బొమ్మిరెడ్డి



**సంగం జూన్ 19 ప్రభాతవార్త** సంగం మండలం మర్రిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా హైస్కూల్ మౌళిక వసతులు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి జెసిఎస్ కో ఆర్డినేటర్ ముడి మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ మారుబోయిన సురేష్ హైస్కూల్‌లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా వెంటనే స్పందించిన ఆయన డిఇఒను అదనపు గదులు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఆయన జంగాలకండ్రికలో ఇటీవల మృతి చెందిన నాగభూషణం కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అలాగే కోలగట్ల గ్రామంలో కూడా ఆయన పలువుర్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, వైసిపి నాయకులు కంఠాబత్తినరఘునాదరెడ్డి,,ఆనం ప్రసాద్‌రెడ్డి, సొసైటీ అద్యక్షులు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి,బాల చంద్రారెడ్డి,మండల కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల సచివాలయాల కన్వీనర్ ముడి మల్లికార్జునరెడ్డి,ఎస్ఐ నాగార్జునరెడ్డి, మాజీ జడ్‌పిటిసి దేవసహాయం,వాసుదేవరెడ్డి, ఫణేంద్రరెడ్డి,కరకంబాకం శంకరయ్య, ఎంపిటిసి సభ్యులు కుండా బాస్కర్, గ్రామ సర్పంచ్ శేషమ్మ,సచివాలయ సిబ్బంది,పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెడ్పీ స్థాయి సంఘు సమావేశాలు



**నెల్లూరు అర్బన్,జూన్19,ప్రభాతవార్త** జడ్‌పి సమావేశ మందిరంలో సోమవారం జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన గ్రామీణాభివృద్ధి విషయాలు,వ్యవసాయ విషయాలు,విద్య,వైద్య,స్త్రీ సంక్షేమ విషయాలు,ప్రణాళికా మరియు ఆర్థిక విషయాలు తదితర విషయాలపై స్థాయి సంఘాల సమావేశాల్లో ఆయాశాఖల ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించడంతోపాటు ఆయా కార్యక్రమాల పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు,జడ్పి చైర్‌పర్సన్‌కి,ఆయా స్థాయి సంఘాల సభ్యులుగా ఉన్న జడ్‌పిటిసిలకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను స్థాయి సంఘాల సభ్యులు జడ్పిచైర్‌పర్సన్ స్థాయి సంఘాల సభ్యులు జడ్పి చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. జడ్పిచైర్‌పర్సన్ స్పందిస్తూ సభ్యులు సమావేశంలో తెలిపిన సమస్యలను సంబంధిత శాఖల ద్వారా అధికారులు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సంబంధిత జడ్పిటిసి సభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులకు కచ్చితంగా తెలియజేయాలని ఆమె,అధికారులను ఆదేశించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 106.56లక్షల పని దినాలులక్ష్యంగా నిర్ధారించగా 1,13,14,677 పని దినాలు పూర్తి చేసి వేతనం కింద 231.36కోట్ల రూపాయలు,సామాగ్రికి 180.96కోట్టు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆయా గ్రామాల్లోనే సేవలందించేలా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాలను విలేజి హెల్త్ క్లీనిక్‌లను,రైతుభరోసా కేంద్రాలను,వైఎస్‌ఆర్ డిజిటల్ లైబ్రరీ లను,బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్లను మంజూరు చేసి నేతన భవన నఇర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలుపుతూ,వాటి నిర్మాణాల పురోగతిని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా వివిధ పథకాల కింద చేపట్టిన పనుల వివరాలను జడ్‌పి చైర్‌పర్సన్ వారికి సంబంధిత కమిటీల జడ్‌పిటిసి సభ్యులకు వివరించారు. ఈ స్థాయి సంఘు సమావేశాల్లో శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మమ్మ,జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి,డ్వామా పిడి వెంకటరావు,హౌసింగ్ పిడి నరసింహం,తదితరులు పాల్గొన్నారు.



నందనార్ నగర్ పార్కులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న

## కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి : లింగాని ప్రసన్న

అడ్డగుట్ట, జూన్ 19 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తుకారంగేట్ నందనార్ నగర్ పార్కులో ఏర్పాటు చేసిన హరిత హారంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జిహెచ్ఎంసి వార్డు ఇన్‌ఛార్జి సౌజన్య, బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, వసంత, పొన్నాల రాజు, శ్యామ్‌సన్, అమర్, గోపి, రవి, ఇండి ఎండి. స్మయిల్, గౌస్, మహ్మద్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాం : క్రిషాంక్




పికెట్ ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు విద్యాపంగా అభివృద్ధి చెందేందుకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్ తెలిపారు. గిఫ్ట్ ఏ స్మయిల్ కార్యక్రమంలో భాగంగా మన్నె క్రిషాంక్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్‌లోని కడక్‌పుర, పికెట్, బాలం రాయి, సాయిబాబా హట్స్ పరిసర ప్రాంతాల్లోని 19 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6 వేల 500 విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోనీ, రఘు, సాయి, కిరణ్, దిలీప్, సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులకు ప్రాధాన్యత

కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ క్రిష్ణ

దుండిగల్, జూన్ 19 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ 14వ వార్డులో రూ.14లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న భూగర్భడ్రైనేజీ వ్యవస్థ పనులకు సోమవారం వైస్‌చైర్మన్ పద్మారావుతో కలిసి కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితంగా పూర్తి చేయాలని సూచించారు. కాలనీలలో ప్రజావసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సత్యనారాయణ, భరత్‌కుమార్, నాయకులు వెంకటేశ్, మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్యామ్, శ్రీను, ఈశ్వర్, వెంకటేష్, రాజేష్, రాము కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితేనే అద్భుత విజయాలు సాధిస్తారు

ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త



ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థులతో దయానంద్, లక్ష్మణ్‌గుప్త

హైదరాబాద్, జూన్ 19,ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదివితే అద్భుత విజయాలు సాధిస్తారని ,లక్ష్యాన్ని పెట్టుకుని చదివితే విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు అధిరో హించవచ్చునని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త సూచిం చారు. హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మణ్ గుప్త ఆధ్వర్యంలో కాచిగూడ వైశ్య హాస్టల్‌లో 2023 సంవత్సరంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవ త్సరంలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రోత్సా హక మెడల్స్, ప్రశంసా పత్రాలు, నగ దు పురస్కారాలను ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్యే దయానంద్ గుప్త, హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ ఈవో ఎం.విజయలక్ష్మీ ,ఐఐఎంసి కళాశాల ప్రిన్సిపల్ కూర రఘువీర్ హాజరై అందజే శారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు కటకం శివకుమార్, లింగా ప్రకాశ్, దయాకర్‌గుప్త, వెంకటేశ్వర్లు, సత్యంగుప్త, శ్రీరాంగుప్త, గోపాలకృష్ణ, యెర్రం శ్రీనివాస్ గుప్త, హన్మంత్‌రావు, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు అధికారుల పర్యటన

బేగంపేట జూన్ 19, ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని రెండవ వార్డు ఇందిరమ్మనగర్ లో సోమవారం కంటోన్మెంట్ బోర్డు అధికారులు పర్యటించారు.బోర్డు చీఫ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాలకృష్ణ,శానిటరీ సూపరింటెండెంట్ దేవేందర్, వాటర్‌వర్క్స్ సూపరింటెండెంట్ రాజ్‌కుమార్‌లు పర్యటించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు షేక్ నయీం,పరుశురాం పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత



హరితహారం కార్యక్రమంలో విద్యార్థులతో ఎమ్మెల్యే వివేకానంద్

జీడి మెట్ల, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని గాజులరామారం అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన హరితోత్సవం కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని సుమారు 2వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి కర్తవ్యమని, స్వచ్ఛమైన ప్రాణవాయువు లభించక ఇబ్బందులు పడుతున్న తరుణంలో పర్యావరణాన్ని రక్షించడం ప్రథమ కర్తవ్యమన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా సీఎం కేసీఆర్ నాయకత్వంలో భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడానికి హరితహారం కార్యక్రమం ద్వారా లక్షల మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మమత, డీసీలు ప్రశాంతి,మంగతాయారు, హార్టికల్చర్ డీడీ పద్మనాభం, సర్కిల్ మేనేజర్ విజయ రాణి, శానిటేషన్ డీఈఈ ప్రశాంతి, ఫారెస్ట్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## హరితోత్సవంలో పాల్గొన్న మేయర్



హరితహారం కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హరితోత్సవం కార్యక్రమంలో సోమవారం మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సాయినగర్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం, జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల, విజ్ఞాన్‌జ్యోతి ఉన్నత పాఠశాల, వివిఎన్ఆర్ కళాశాలల విద్యార్థులతో కలిసి సుమారు 500మొక్కలను, కార్పొరేషన్ పరిధిలో 4,800మొక్కలను మేయర్ ఆధ్వర్యంలో నాటారు. అంతే కాకుండా విద్యార్థులకు మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడంపై అవగాహన కల్పించి పచ్చని చెట్లు, ప్రగతికి మెట్లు అని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు యూనిఫార్మ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, ఎన్ఎంసీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

నిజాంపేట్,జూన్19 ప్రభాతవార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ పార్టీల నాయకులు కొలన్ హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని, పార్టీ విజయానికి బూత స్థాయి కార్యకర్తల నుంచి సీనియర్ నాయకుల వరకు అందరు పార్టీ విజయానికి కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, జేమ్స్, సంజీవరెడ్డి, బాలయ్య, దినేష్, సాయి కృష్ణ, రజాక్, జాకీర్, వీరేష్ సంతోష్, శివ, శ్రీధర్‌రెడ్డి, పాల్, లక్ష్మీనారాయణ, అంజద్, వీరబాబు, అమృతయ్య, చౌదరి, రఫాత్, సల్మాన్, కైసల్య, గౌసియా, రెహానా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## తాను ఎమ్మెల్యేగా గెలిచాకే అంబర్‌పేటలో అభివృద్ధి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



ఖాద్రీబాగ్‌లో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్; చిత్రంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలో బస్తీలు, కాలనీలలో దెబ్బతిన్న మార్గంలో నూతనంగా రోడ్లను ఏర్పాటు చేస్తామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఖాద్రిబాగ్‌లో 38లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచాకనే అంబర్‌పేట అభివృద్ధి చెందిందని అన్నారు.గతంలో ఇక్కడ గెలిచిన నేతలు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. బస్తీలు, కాలనీల్లో రోడ్లను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ఉత్యమ ప్రతాపం- సిద్ధాంత వ్యాసగ్రంథం ఆవిష్కరణ



ఉద్యమప్రతాపం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న అయాచితంశ్రీధర్, ఎస్వీసత్యనారాయణ, ప్రతాపరెడ్డి, సావిత్రి, వింధ్యవాసిని, పాశంయాదగిరి

రవీంద్రభారతి, జూన్ 19 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సోమవారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కందిమళ్ళ ప్రతాపరెడ్డి జీవితం–సాహిత్యం ఉద్యమ ప్రతాపం సిద్ధాంత వ్యాసగ్రంథం ఆవిష్కరణ ఘనంగా జరిగింది. తెలంగాణ అరసం ప్రధాన కార్యదర్శి డా. రాపోలు సుదర్శన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. అయాచితం శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గౌరవ అతిథి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, విశిష్ట అతిథులు కందిమళ్ళ ప్రతాపరెడ్డి, సావిత్రి దంపతులు, ఆచార్య పి.సుమతీ నరేంద్ర, ఆచార్య సూర్యాధనుంజయ్, సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి తదితరులతో కలిసి డా. వి.విధ్యవాసినీదేవి సిద్ధాంత వ్యాసగ్రంథం ఉద్యమ ప్రతాపంను ఆవిష్కరించి ప్రసంగించారు. రచయిత్రి, సిద్ధాంత వ్యాసగ్రంథ పరిశోధకురాలు డా. వి.వింధ్యవాసినీదేవి కందిమళ్ళ ప్రతాపరెడ్డి జీవితం–సాహిత్యం ప్రధానాంశంగా పుస్తకంలో ఏముందీ, సారాంశం ఏమిటో చెప్పాలని పాఠకునికి సులువుగా అర్థమయ్యేరీతిలో ఉద్యమ ప్రతాపం పేరుతో తీసుకురావడం హర్షదాయకమన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే అభివృద్ధి

కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ

బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త : తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే అభివృద్ధి సాధ్యమని,ఆరోజు కోసమే తామంతా ఎదురు చూస్తున్నామని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ అన్నారు.సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని అంబేద్కర్ నగర్ వార్డు 3 లో 2వ విడత భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బీజేపీ కమిట్మెంట్ అని. ఏదైతే తాము మాట ఇస్తామో దాన్ని తప్పకుండా నెరవేర్చుతాం అన్నారు.గతంలో బీ ఆర్ ఎస్ నాయకులు మేము అది చేసాం,ఇది చేసాం అని చెప్పుకుంటున్నారే తప్ప, కంటోన్మెంట్ ప్రాంతంలో ముఖ్యమంత్రి కే సీ ఆర్ సర్కార్ ఒక్క రూపాయి నిధులు ఖర్చు పెట్టిన పాపాన పోలేదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళీ జిల్లా అధికార ప్రతినిధి బీఎన్ శ్రీనివాస్,భాగ్యశ్రీ, కనకరాజు, దయానంద్, మధు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి




మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కమిటి సభ్యులు

యూసుఫ్‌గూడ, జూన్ 19, ప్రభాతవార్త : మోతీనగర్ ప్రాంతంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నిరంతరం శక్తి వంచన లేకుండా కృషిచేస్తుందని ఎమ్‌టిహెచ్ఎఫ్ అధ్యక్షులు మర్రి మల్లారెడ్డి అన్నారు. మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ప్రధాన కార్యదర్శి కెబి రామకృష్ణ, అధ్యక్షతన జరిగింది. ఇందులో 12అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా సిసికెమెరాలు, షటిల్ కోర్టు నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్‌పై అదనపు అంతస్థులు నిర్మాణం కోసం కమ్యూనిటీ హాల్ మెయింటెన్స్, పెయింటింగ్స్, మరమ్మత్తుల పనులు, వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు పాలక కమిటి పూర్తి స్థాయిలో సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జి వెంకటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాస్, హనుమంతరావుగౌడ్, శ్రీదేవి, ఎన్ అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

### భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్థాపంతో భర్త ఆత్మహత్య

హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త : భార్య పుట్టింటికి వెళ్లింది అని మనస్థాపంతో భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఫిలింనగర్ పరిధిలోని దుర్గాభవానీ నగర్‌కు చెందిన నరసింహకు రెండేళ్ల క్రితం శివాని అనే యువతితో వివాహం జరిగింది. కొద్ది రోజుల నుంచి భార్యాభర్తల మధ్య మనస్పర్థలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో శివాని పుట్టింటికి వెళ్లిపో యిం ది. భర్తతో పాటు కుటుంబీలకులతో శివాని మాట్లాడకపోవడంతో భర్త నరసింహ మనస్తాపానికి గురయ్యాడు. ఇంట్లో ఎవరూ లేని సమ యం లో ఫ్యాన్‌కు ఉరేసుకుని నరసింహ ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఫిలిం నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## దోపిడీలకు పాల్పడుతున్న ప్రైవేటు విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

నిజాంపేట్, జూన్ 19 ప్రభాతవార్త: విద్యా వ్యవస్థకు ప్రైవేటు విద్య సంస్థలు తూట్లు పొడుస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కె.శివకుమార్ మండిపడ్డాడు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఏఐఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రైవేటు విద్యా సంస్థలను పరిశీలించామన్నారు. ఈ పరిశీలనలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం నోటు బుక్స్, టెక్స్ట్ బుక్స్ అధిక ధరలకు విక్రయించడం గమనించామన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీపై ఎంఈఓ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేయడానికి వెళ్తే సిబ్బంది అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.

## హరితహారంతో నగరంలో ఆహ్లాదకర వాతావరణం

బిఆర్ఎస్ అంబర్‌పేట్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి



మొక్కలు నాటుతున్న సుధాకర్‌రెడ్డి, పులిజగన్, గరిగంటి రమేష్

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: మానవాళి మనుగడకు చెట్ల పెంపకం చాలా అవసరమని కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక ఈ తొమ్మిదేళ్లలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో హరితహారం ఒకటని దీన వల్ల నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని బిఆర్ఎస్ అంబర్‌పేట్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అంబర్‌పేట్‌లో హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులిజగన్, విజితారెడ్డి తదితరులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు నాగేష్‌గౌడ్, మురళీకృష్ణ, జీవన్‌గౌడ్, మాధవరెడ్డి, ఎం.జనార్ధన్, చందర్ చారీ, జెడి రాహుల్ ,దిలీప్‌కుమార్‌నేత, బాబాగౌస్‌పాషా, ప్రకాశ్‌రెడ్డి, యూసుఫ్, ఖలేద్, కనకయ్య పాల్గొన్నారు.

## హరితహారంతో తెలంగాణలో పంటల సాగు పెరిగింది

నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్



నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటుతున్న వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్

నార్సింగి, జూన్ 19 ప్రబాతవార్త : తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం కారణంగా తెలంగాణలో పంటల సాగు భారీగా పెరిగిందని నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం దశాబ్ది వేడుకల్లో భాగంగా నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పెద్ద ఎత్తున మొక్కలు నాటుతుండడం వలన సకాలంలో వర్షాలు కురిసి, జలాశయాలన్నీ నిండుకుంటున్నాయన్నారు. ఆయకట్టు పెరిగిందని, వరి సాగు లక్షల ఎకరాలు పెరిగిందని తెలిపారు. దూరదృష్టి కలిగిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటే అధ్భుతాలు సాధించవచ్చన్నారు. దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలువడంలో సీఎం కేసీఆర్ కృషి దాగుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికి సమ ప్రాధాన్యతనిస్తుండడం వల్లనే వేగంగా అభివృద్ధి సాధ్యపడిందన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, యువకులు, ఉద్యోగులు ఇలా అన్ని రంగాల ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంతోషంగా ఉన్నారని వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరుణజ్యోతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హరిత తెలంగాణతో భవిష్యత్ తరాలకు ప్రశాంత వాతావరణం

కార్పొరేటర్ ముద్దం



మల్లిఖార్జున్ నగర్ లో మొక్కను నాటుతున్న కార్పొరేటర్ ముద్దం

బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త : హరిత తెలంగాణా రాష్ట్రానికి పచ్చల హారం అని,హరిత తెలంగాణాతో భవిష్యత్ తరాలకు ప్రశాంత వాతావరణం ఉంటుందని ఓల్డ్‌బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు.హరిత హారం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఓల్డ్‌బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని సీనియర్ సిటిజన్ పార్కు రోడ్ నెంబర్ 3 మల్లిఖార్జున నగర్ కాలనీలో ముద్దం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ హరిత హారం కార్యక్రమాన్ని ఎంతో లాంఛనంగా ప్రారంభించారని,అప్పటి నుంచి దిగ్విజయంగా జరుగుతుందని,ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించినట్లైతే ఆ ప్రాంతం మొత్తం పచ్చదనాన్ని సంతరించుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య,మన్నె ఉదయ్ యాదవ్,మల్లేష్ యాదవ్, చందు యాదవ్,హరినాథ్,మహిళా ప్రెశిడెంట్ లలిత,ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి యాదగిరి,బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,జాంగీర్,పిట్ల రాజు,పోచయ్య,దుర్గా సంతోషి శశికళ,రోజా కవిత,ఉమా కళాజ్యోతి, కమల,పద్మ,వాణి,ఉదయ్ రాణి సుప్రియ,సురేఖ,శ్రీలత,తేజు,సౌజన్య శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్దమైన కెఎంపాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల భవనం




భవనం వద్ద సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, జూన్ 19 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తన తండ్రి స్వర్గీయ కెఎం.పాండు జ్ఞాపకార్థం రూ,కోటి రూపా యల విరాళంతో నూతనంగా నిర్మిస్తున్న 'కె ఎం . పాం డు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల' భవనం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్దమైంది. ఈనేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే భవనాన్ని సందర్శించడంతో పాటు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా భవనం వద్ద సౌకర్యాల కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కిస్మత్‌పూర్‌లో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్

నార్సింగి, జూన్ 19 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ పారిశుద్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు నిరంతరం శ్రమిస్తుండడం వల్లనే ప్రజలు ఏ సమస్య లేకుండా ఉంటున్నారన్నారు. వారం రోజుల పాటు పారిశుద్య కార్మికులు పనుల్లోకి రాకుంటే రోడ్లు, వీధులన్నీ దుర్వాసనతో నిండి, అంటు వ్యాధులు విజృంభిస్తాయన్నారు. అలాగే వీధి దీపాలు, మంచినీరు సకాంలో సరఫరా చేయడం కూడా నిలిచిపోతే ప్రజలు ఇళ్లల్లో ఉండలేరన్నారు. ఎండ,వాన,చలిలను లెక్క చేయకుండా తమకు అప్పగించిన పనులను కార్మికులు సవ్యంగా చేస్తుండడం వల్లనే ఎలాంటి సమస్య ఎదురవడం లేదన్నారు. అలాంటి కార్మికులకు దుస్తులు, సబ్బులు, షూస్, రేయిన్‌కోర్టులు, డెటాయిల్, శానిటైజర్స్, నిత్యావసర వస్తువులు ఇచ్చి ఆదుకునే అవకాశం రావడం సంతోషంగా ఉందని కార్పోరేటర్ శ్రీలతగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పోరేషన్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 3వ వారంలో లక్షలాది మందితో జాతీయ మహాసభ



ఉత్తరయ్య బస్తీ కమ్యూనిటీ హాలులో ఎంఎస్పీ డివిజన్ స్థాయి సమావేశంలో అజిత్ వాల్మీకి,శ్రీకిషన్ మాదిగ తదితరులు

బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా కేంద్రంగా లక్షలాది మందితో జరిగే జాతీయ మహాసభను విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని ఎంఎస్పీ నియోజకవర్గం సీ ని య ర్ నాయకులు అజిత్ వాల్మీకి,ఇటుక శ్రీకిషన్ మాదిగలు అన్నారు.సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 3 వార్డు ఉత్తరయ్య బస్తీ కమ్యూనిటీ హాలులో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్ వి.ఎస్.రాజు మాదిగ మరియూ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బుశిపాక గణేష్ మాదిగ లు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై జులై మూడవ వారంలో హైదరాబాద్‌లో లక్షలాది మందితో జరిగే సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ జనపాల మహేష్ మాదిగ,ఎంఎస్పీ ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ నాయకులు అజయ్ స్మామాట్,దశరథ్ మాదిగ,బస్తీ నాయకులు భాను మాదిగ,ఈశ్వర్,మనోజ్ కుమార్,నాగరాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

## పురస్కారాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయి

తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి



పురస్కారాలు అందించిన దృశ్యం

చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాత వార్త: పుర స్కారాలు ప్రోత్సా హాన్ని అందిస్తాయని మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో శ్రీకిరణ్ సాంస్కృతిక సమాఖ్య, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో 'ఏకాపద్మ స్మారక పురస్కారాల ప్రదానోత్సవ సభ' నిర్వాహక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు లంకా వెంకటసుబ్రహ్మణ్యం, భాను ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వేణుగోపాలచారి చేతులమీదుగా ఈ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ భేతపూడి శివరామ్, ప్రముఖ సంగీత గాయకులు చింతలపాటి సురేశ్‌లకు అందించి గౌరవించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కెవిఎన్.రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, నేటినిజం పత్రిక ఎడిటర్ బైస దేవదాస్, సాహితీకిరణం మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి, పద్మ ఆప్టికల్స్ అధినేత ఏకా నాగరాజు రామ్మోహన్‌రావు, ఏకా వేంకటధర్మ సంవర్ధని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల సచ్చిదానంద చిన్నారులు సౌమ్య, లహరి, శ్రీముఖి, లలిత నిర్వహించిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

## హైస్కూలు లెవలింగ్‌కి నిధులు మంజూరు చేయండి



**బిట్రగుంట, జూన్ 19 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో లెవలింగ్‌కు నిధులు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మకు మండల వైసిపి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో మండల జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన అధ్వర్యంలో ఎంపిపి మేకల సుజాత, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, పార్టీ నేతలు మేకల శ్రీనివాసులు, గండూరు శ్రీనివాసులు, తూపిలి మురళీకుమార్, మల్లారెడ్డి తదితరులు వినతి పత్రం సమర్పించారు. ఈ హైస్కూలు ప్రాంగణంలో కొద్దిపాటి వర్షానికే చెరువు తలపించేలా వర్షపు నీరు నిలుస్తుందని దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తరగతి గదులకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఈ విషయమై విజ్ఞప్తి చేయడం జరిగిందని తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జెడ్పీ చైర్‌పర్సన్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## సర్పంచ్ చొరవతో హాస్టల్‌కు రోడ్డు సౌకర్యం



**బిట్రగుంట, జూన్ 19 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటలోని రామస్వామిపాళెంలో వున్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహానికి గ్రామ సర్పంచ్ గండూరు మంజుల చొరవతో సోమవారం నుండి గ్రావెల్ రోడ్డు వేసే పనులు ప్రారంభమయ్యాయి. గత మూడు సంవత్సరాల నుండి ఈ వసతి గృహానికి వెళ్లే దారిలో రోడ్డు వసతి లేక వర్షపు నీరు నిల్వ వుండటంతో వాటిలో విషసర్పాలు చేరి ప్రమాదకరంగా వుండేది. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు తెలియపర్చినా స్పందించకపోవడంతో గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొని గ్రావెల్ రోడ్డుకు శ్రీకారం చుట్టారు. గ్రావెల్ రోడ్డు వేయడం పట్ల జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఇవో బదిలీ

**బిట్రగుంట, జూన్ 19 ప్రభాతవార్త** బోగోలు మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న వి.జయంతిబాబు గుంటూరు జిల్లా తెనాలికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు. కాగా కొత్తగా ప్రవేశపెట్టిన ఎంఇవో 2 పోస్టుకు రాపూరు మండలం గోడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయరాలుగా పనిచేస్తున్న జయమ్మను బోగోలు మండలానికి బదిలీ చేశారు.

## గిరిజనులకు అన్నదానం



**కావలి రూరల్, జూన్ 19 ప్రభాతవార్త** కావలి పట్టణం తుఫాన్‌నగర్‌కు చెందిన ఎస్.విజయ సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో సోమవారం కావలి సమీపంలోని బడుమగుంట గిరిజన ప్రాంతంలోని పేదలకు ఎగ్‌బిర్యానీ, స్వీట్స్, అరటిపండుతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ నేటి దాత విజయ పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో తమ సంస్థ ద్వారా అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. విజయకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత విజయ, వాలంటీర్లు షేక్ సమీర, షేక్ రష్మి, నోటి రమ్య, షేక్ షఫీ పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్ 19 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజలు తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఈ స్పందనలో వచ్చిన అర్జీలకు తగు పరిష్కారాన్ని ప్రజలకు తెలియజేస్తూనే ఉన్నామన్నారు. వివిధ శాఖల ఏఈలు వ్యవసాయ, ఐసీడీఎస్, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్యులు , సిబ్బంది ఉన్నారు.

## కోవూరు ఎంఈవో-2గా వై. చెంచులక్ష్మమ్మ



**కోవూరు, జూన్ 19 ప్రభాతవార్త :** కోవూరు మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో-2గా దుత్తలూరు జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న వై. చెంచులక్ష్మమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మరకు మండలంలో విద్యాశాఖ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఇప్పటికే కోవూరు మండల విద్యాశాఖ అధికారిగా రహీమ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## పీఎం కిసాన్ ఈ నెలాఖరులోగా పూర్తికావాలి



**కోవూరు, జూన్ 19 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన రైతులు పీఎం కిసాన్‌కు సంబంధించిన ఈకేవైసీని ఈ నెలాఖరులోగా పూర్తిచేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్‌కు సంబంధించి జూలై 1వ తేది నుంచి వీఏవోలు చేపడుతారని, దీనికి సంబంధించి సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న రైతులు పూర్తిస్థాయిలో సహకరించి ఈక్రాప్ నమోదు వేగవంతం అయ్యేందుకు తమవంతు సహకారం అందించాలన్నారు.

## కావలి పురపాలక ఉన్నత పాఠశాలలో యోగా శిక్షణ తరగతులు



**కావలి రూరల్, జూన్ 19 ప్రభాతవార్త** కావలి పాతవూరులోని పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో సోమవారం జూన్ 21వ తేదిన జరిగే ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్‌సిసి అధికారి షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో యోగా గురువు గోపాల్ శిక్షణలో ఎన్‌సిసి క్యాడెట్స్‌కు మూడు రోజుల పాటు యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు చిలకా మధుసూదన్ తెలిపారు. యోగా శిక్షణా తరగతులు నిర్వహించడం ఎంతో ఉన్నతమైన కార్యక్రమమని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత శారీర దృడత్వం, ఏకాగ్రత, అందం, ఆరోగ్యం చేకూరగలవని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరు శిక్షణా కార్యక్రమం ముగిసిన తర్వాత కూడా యోగ సాధన చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## పోలంరెడ్డి పరామర్శలు



**కోవూరు, జూన్ 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు నాగారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను సోమవారం కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం ఆయన ఇనమడుగు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి తండ్రి వెంకురెడ్డి అనారోగ్యంగా ఉండడంతో ఆయనను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీకంరెడ్డి, నేతలు బాలరవి, మల్లికార్జున, నాటకరాణి వెంకట్, శ్రీనివాసులు, కోటయ్య, నిరంజన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, తదితరులు ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, జూన్ 19 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో సోమవారం రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డిలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ మూర్తితో పాఠశాలలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా ఈ పాఠశాలలో బాలికలకు సంబంధించిన మరుగుదొడ్లను మరింతగా వారికి ఉపయోగపడే రీతిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పాఠశాల పరిసరాలను మరింత ఆకట్టుకునే విధంగా చేపట్టాల్సిన వివిధ అంశాలను కూడా ఈ సందర్భంగా చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి నుంచి పాఠశాలకు వచ్చే రహదారిని మరింత అకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. వీటితో పాటు పాఠశాల ఎంట్రన్స్ ప్రాంతంలో పాఠశాలకు సంబంధించిన నేమ్ బోర్డు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ పాఠశాలకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఈ సందర్భంగా ప్రాణాళికాబద్ధంగా రూపొందించేలా చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు. నఉప్రస్తుతం విద్యార్థినులకు మంచినీటి వసతి కూడా మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని గీత, శేఖర్ స్వామి, సాయియశ్వంత్‌రెడ్డి, ఆంజనేయులు, సురేంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి




**కోవూరు, జూన్ 19 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారని, దీంతో సామాన్య ప్రజానీకం పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి.శేషయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరులోని బజార్ సెంటర్‌లో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు ట్రూ అప్ ఛార్జీల పేరుతో 2900 కోట్లు వచ్చిందని, 36 నెలల్లో 2900 కోట్లు బిల్లులు కట్టించుకుని మరలా ఇప్పుడు 2021-22 ఆర్థిక సంవత్సరానికి లోటు అని మరో 3083 కోట్లు కలిపి మొత్తం 5983 కోట్లు అదనంగా వసూలు చేయడానికి ఆదేశాలు ఇచ్చారన్నారు. ఒకవైపు బీజేపీ ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని అమలు చేస్తుంటే ముందుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ సంస్కరణను రాష్ట్రంలో అమలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల విషయంలో పునరాలోచించాలని , లేనిపక్షంలో రానున్న రోజుల్లో వామపక్ష పార్టీలన్నీ కలిసి మరో విద్యుత్ పోరాటానికి సిద్ధపడాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎస్‌కే బాబు, సురేంద్ర, సురేష్, ఖాదర్‌బాషా, బుజ్జయ్య, కాలేషా, గోవర్ధన్, చాన్‌బాషా, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్ ఉన్నారు.

## బైక్‌తో ఢీకొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

**కొండాపురం, జూన్ 19 ప్రభాతవార్త** ఓ మహిళను బైక్‌తో ఢీకొట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కొండాపురం ఎస్‌ఐ షేక్ ఖాజావలి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు కొండాపురం, లింగసముద్రం రోడ్డులో రేణమాల వద్ద రోడ్డు దాటుతున్న హుస్సేనమ్మను కొండాపురం నుండి కందుకూరు వెళ్తున్న చంద్రమౌళి అనే వ్యక్తి బైక్ అదుపుతప్పి ఆమెను ఢీకొట్టింది. బంధువులు గమనించి చికిత్స నిమిత్తం ఆమెను నెల్లూరుకు తరలించారు. సోమవారం హుస్సేనమ్మ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## దుర్వాసనలో గుడ్లూరు



**గుడ్లూరు, జూన్19, ప్రభాతవార్త** మండలకేంద్రమైన గుడ్లూరు మెయిన్ బజార్ గాంధీబొమ్మ సెంటర్‌లో గత రెండు రోజుల నుండి పంచాయతీ వారు రోడ్డును శుభ్రపరిచక పోవడంతో చెత్త ఇలా పేరొకునిపోయి రోడ్డుమీద దుర్వాసన వస్తూ పందులు, దోమలు, సంచరించటం వలన ప్రజలకు రాకపోకలకు ఇచ్చిందిగా ఇంది. దయచేసి సర్పంచ్, సెక్రటరీ ఈ రోజు సాయంత్రం కల్లా రోడ్డుపై ఉన్న చెత్తను తోలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

## వైసిపి నేతల అఘాయిత్యాలకు అడ్డుఅదుపు లేకుండాపోతోంది



**కావలి, జూన్ 19 ప్రభాతవార్త** కావలిలో వైసిపి నేతల అఘాయిత్యాలకు అడ్డుఅదుపు లేకుండాపోతుందని, కావలిలో ఇక రౌడీయిజం చేసే నాయకుల తాట వలుస్తానని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. వైసిపి వ్యక్తుల దాడుల్లో తీవ్రంగా గాయపడి పురుగు మందు సేవించి ఆత్మహత్యానికి పాల్పడి కావలి ఆనంద్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పార్వతి అనే మహిళను సోమవారం మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. ఆమెపై జరిగిన సామూహిక దాడి, దారుణమైన అవమానాలను బాధితురాలి ద్వారా తెలుసుకున్న మాలేపాటి చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి చోటానేత దర్శిగుంట మహేంద్ర ముగ్గురు మహిళలతో అతిదారుణంగాచ, కిరాతకంగా దాడి చేశారన్నారు. అంతేకాకుండా ఈ మహిళ కుమారుడిని కూడా చితకబాదాన్నారు. తీసుకున్న అప్పు చెల్లించినప్పటికీ వందకు 20 రూపాయలు వడ్డీ చెల్లించాలని చితకబాదడంతో ఆ మహిళ కన్నీటిపర్యంతంగా రోదించిందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రౌడీలను ప్రోత్సహిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. గాయపడ్డ మహిళను పరామర్శించి చర్యలు చేపట్టడం ఈ ఎమ్మెల్యేకు తెలియదా అని ఆయన నిలదీశారు. ఆమెకు తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందన్నారు. దాడి జరిగి మూడు రోజులైనా పోలీసులు ఈ వైసిపి రౌడీలను ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని మాలేపాటి పోలీసులను డిమాండ్ చేశారు. ఈ మహిళ విషయంలో సరైన కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయకపోతే పోలీస్ స్టేషన్‌ను ముట్టడించాల్సి వస్తుందని మాలేపాటి హెచ్చరికలు చేశారు. ఈ వైసిపి గూండాల అరాచకాలపై జిల్లా ఎస్పీతో మాట్లాడటం జరుగుతుందన్నారు. ఆయన వెంట కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, పార్లమెంటు లీగల్ సెల్ విభాగం అధ్యక్షురాలు గొట్టిపాటి మనోరమ, యువత అధ్యక్షుడు కావేటి శివకుమార్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, మహిళా నేతలు గోళ్ల అమరజ్యోతి, కొల్లూరు అశ్వని, టిడిపి నేతలు పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, ద్రోణాదుల వెంకట్రావు, కొండా వెంకట్రావు, కొమరా వెంకటేశ్వర్లు, పిలిమెట్ల సుబ్రమణ్యం, దాసరి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీదారులకు భోజప పొట్లాలు అందజేసిన ఆర్డీవో




**కావలి, జూన్ 19 ప్రభాతవార్త** కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సోమవారం స్పందన కార్యక్రమంలో పాల్గొన్న అర్జీదారులకు కావలి ఆర్డీవో శీనానాయక్ భోజన పొట్లాలు, మజ్జగ, వాటర్‌బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మజ్జిగ, భోజనం, వాటర్‌బాటిల్స్ సమకూర్చిన దాత అమ్మనాన్న సేవా సంస్థ అధ్యక్షుడు మంగళగిరి వేణుగోపాలరావును ఆర్డీవో ప్రత్యేకంగా అభినందించారు. కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ న్యాయవాది, రెడ్‌క్రాస్ సభ్యులు పందిటి కామరాజు మాట్లాడుతూ స్పందన అర్జీదారులకు భోజనం ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఆర్డీవో శీనానాయక్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు స్పూర్తి ఇవ్వడం పట్ల అభినందించారు. దూర ప్రాంతాల నుండి ఆర్డీవో కార్యాలయానికి స్పందనలో అర్జీలు ఇచ్చేందుకు వచ్చే అర్జీదారుల ఆకలి, దాహార్తి తీర్చడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు పల్లకి లోకేశ్వరరెడ్డి, మేనేజర్ బి.ఎస్.ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలకు అవార్డులు అందజేత



**కొండాపురం, జూన్ 19 ప్రభాతవార్త** కొండాపురం మండలం నేకునాంపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో అవార్డులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఎన్.అమృత, ఎస్.కె. రిహానా, జి.మాల్యాద్రిలకు 3 వేలు, 2 వేలు, వెయ్యి రూపాయలు నగదుతో పాటు ప్రశంసాపత్రాలు, అవార్డులను ప్రధానోపాధ్యయరాలు సి.హెచ్.మారుతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



**ఆత్మకూరు, జూన్19ప్రభాతవార్త:** జిల్లాలో ప్రవేటు, కార్పోరేట్ కళాశాలల్లో ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని జిల్లా ఎబివిపి కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి ఆరోపించారు. ఆత్మకూరు లో సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రవేటు, కార్పోరేట్ కళాశాలల్లో యూనిఫాంలు, పుస్తకాలు , ఫీజుల్లో వ్యాపార ధోరణిలో కొనసాగుతున్నా విద్యాశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలో పాఠశాలలు ప్రారంభమై కళాశాలల్లో ఇష్టానుసారంగా పుస్తకాలు, యూనిఫాంను అధికధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులు ఇంకా పూర్తి చేయకుండా అసంపూర్తిగా ఉండడంతో ఆయా పాఠశాలల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతునా న్నరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. విద్యారంగ సమస్యలపై త్వరలోనే ప్రజా ప్రతినిధుల, విద్యాశాఖ కార్యాలయాలను ఎబివిపి ఆధ్వర్యంలో ముట్టడిస్తామని అశోక్‌రెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా శ్రీరామదూత స్వామి జన్మదిన వేడుకలు




గుడ్లూరు, జూన్19, ప్రభాతవార్త శ్రీ రామదూత స్వామివారి జన్మదిన వేడుకలో భాగంగా చేవూరు గ్రామంలో రామదూత స్వామి ఆశ్రమంలో పేదలకు వస్త్ర దానము, నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారిచే 200మందికి పైగా కంటి పరీక్షలు మరికొంతమందికి జనరల్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ వేడుకలో ముఖ్యంగా 50మందికి పైగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎండలు సైతం తట్టుకుప విధంగా వారికి మజ్జిగ, మంచినీటి సౌకర్యం అన్నదానం ఏర్పాటు చేశారు. 40మందికి కంటి ఆపరేషన్లు నిర్ధారించి వారికి నెల్లూరు నారాయణ హాస్పిటల్‌కునారాయణ హాస్పిటల్‌కు వారి బస్సులో తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహాకుల హనుమంతురావు చౌదరి, బ్యాంకు శ్రీనివాసరావు, గుడ్లూరు మాజీ ఎంపీపీపొట్టేలు మురళితో పాటు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.



సినీ హీరో సుమన్‌ను సన్మానిస్తున్న పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు

## ఆత్మరక్షణ కోసం కరాటే అవసరం

**-సినీ హీరో సుమన్**

**సదాశివపేట, జూన్ 19, ప్రభాతవార్త:** నేటి ఆధునిక ప్రపంచంలో ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే తైక్వాండో శిక్షణ పొందాల్సిన అవసరం ఉందని సినీ హీరో సుమన్ పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డిలో చవాన్ ఫంక్షన హాల్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ షాలిన్ కుంగ్‌ఫు వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి వారు నిర్వహించిన బ్లాక్ బెల్ట్ ఎగ్జామ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ హీరో సుమన్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత, ఎంఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడపిల్లలకు కరాటేలో శిక్షణ ఇప్పించాలన్నారు. కరాటేలో శిక్షణ పొందేందుకు, టౌర్నమెంట్‌లలో పాల్గొనేందుకు ఆర్థిక స్థోమత అడ్డుగా ఉంటే తనను సంప్రదించాలని పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు సూచించారు. పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాస్టర్ పోచయ్య, బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సినీ హీరో సుమన్‌ను ఘనంగా సత్కరించారు.

### 85వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

**మెదక్, జూన్ 18, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటుచేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 85వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రిలే నిరాహారదీక్ష ఉద్యమాన్ని రామాయంపేట పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు చూస్తూనే ఉన్నారని, ఇంతటి పోరాటం జరుగుతున్న స్థానిక నాయకులలో ఎటువంటి చలనము లేదన్నారు. ఇటువంటి నాయకులకు త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బుద్ధిచెబుతారని, ఇప్పటికైనా తక్షణమే స్థానిక నాయకులతోపాటు ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వ అధినాయకుల దృష్టికి తీసుకెళ్లి రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయించే బాధ్యత వారిపైనే ఉన్నదన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

### విద్యను వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి



ప్రైవేటు స్కూల్‌లో ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 18,ప్రభాతవార్త :** విద్యను వ్యాపారం చేస్తూ, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ రామాయంపేటలోని అక్షర ప్రైవేటు స్కూల్‌లో సోమవారం ఏబీవీపీ నాయకులు ధర్నాచేపట్టారు. ఈసందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతూ విద్యను వ్యాపారంచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేయాలన్నారు. అంతేకాకుండా విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి సంపత్, దుర్గాప్రసాద్, శివ, కార్యకర్తలు నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### బస్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే



బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, జూన్ 19, ప్రభాతవార్త:** జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బస్ సౌకర్యార్థం న్యూల్యాండ్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటుచేసిన నూతన బస్సు సర్వీస్‌ను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. జిన్నారం గ్రామానికి పాఠశాల రెండు కిలోమీటర్ల దూరం ఉండటం మూలంగా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గమనించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని న్యూల్యాండ్ పరిశ్రమ వారి సహకారంతో ఉచిత బస్ సర్వీస్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పాఠశాల వేళాలో బస్స్ సర్వీసును విద్యార్థులకు అందుబాటులో నడపడం జరుగుతుందన్నారు.

### ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**గుమ్మడిదల, జూన్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను ఎనరజ్జ డ్రింక్లను అందజేశారు. కార్యక్రమంలో టిపిపిసి కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు సురభి నారేందర్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, మండల నాయకులు ప్రతాప్‌రెడ్డి, విలేజ్ ప్రెసిడెంట్ పెంటరెడ్డి, మహిపాల్‌రెడ్డి, వినోద్, మల్లేష్, మద్దటి బాలరాజ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు బిస్కెట్, పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జహీరాబాద్ హరితోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



గంగ్వార్‌లో మొక్కలు అందచేస్తున్న జడ్పీటిసి స్వప్న



సంగారెడ్డిలో మొక్కలు నాటుతున్న చింతా ప్రభాకర్



హత్నూరలో మొక్కలు నాటుతున్న అధికారులు

# గ్రామ గ్రామాన ఘనంగా హరితోత్సవం



పటాన్‌చెరులో మొక్కలునాటుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, జూన్ 19, ప్రభాతవార్త:**

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం పటాన్‌చెరువు పట్టణంలోని ఆల్విన్ కాలనీ, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఆల్విన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం, పచ్చదనం అందించాలన్న సమున్నత లక్ష్యంతో సిఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలతో పాటు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పటాన్‌చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపిడిఓ బన్సీలాల్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:**

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని జహీరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆర్బన్ పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతోకలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో దశాబ్ది ఉత్సవాల ఇంచార్జి అడిషనల్ డిఆర్‌డిఓ జయదేవ్, నాయకులు ప్రముఖ న్యాయవాది, మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, తుంకుంట గ్రామ సర్పంచ్ రాజు, న్యాల్‌కల్ మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు ఇజ్రాయిల్ బాబాఇ, ఫారెస్ట్ రేంజ్ అధికారి రాదికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, జూన్ 19, ప్రభాతవార్త:**

దశాబ్దిఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. గంగ్వార్ గ్రామంలో జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్నభాస్కర్ మొక్కలు అందించి సర్పంచ్‌తో కలిసి మొక్కలు నాటారు. మండలంలోని చాల్కి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల మీన మొక్కలు నాటారు. మొక్కల పెంపకంతో కలిగే లాభాలపై జడ్పీటిసి స్వప్న భాస్కర్ వివరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకులు జయశ్రీ నిరంజన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 19,ప్రభాతవార్త:**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటి పరిధిలో తెలంగాణ హరితోత్సవం ఘనంగాను నిర్వహించారు. జోగిపేట రోడ్డులో, రోడ్డుకు ఇరుపక్కల మొక్కలను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోంగుల విజయలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ లతావిజేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, డిఇఇ ఇంతియాజ్,ఎఇ శ్రీకాంత్, ఆర్ఓ విజయలక్ష్మి, ఆర్.ఐ.సూర్యప్రకాష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**గ్రంథాలయంలో...**

సంగారెడ్డిలోనిగ్రంథాలయంలో తెలంగాణ హరితోత్సంలో భాగంగా మొక్కలను నాటారు. ఇక్కడ నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మేన్ చింతాప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను నాటారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మేన్ నరహరిరెడ్డి,సిడిసి చైర్మేన్ బుచ్చిరెడ్డి,మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, నాయకులు కొండల్‌రెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర జూన్ 19, ప్రభాతవార్త:**

దశాబ్ది ఉత్సవాల లో భాగంగా సోమవారం హత్నూర మండలం పరిధిలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామలలో మొక్కలను నాటారు. గ్రామం పరిధిలో ఎంపిక చేసినచోట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు సభ్యులు పాల్గొని మొక్కను నాటారు. హరితో త్సవంలో మండల ప్రత్యేక అధికారి స్వప్న,ఎంపిపి నర్సింలు, ఎంపిడిఓ శారవిదేవి, ఎంపిటిసిలు, ఎంపిఓ సువర్ణ, ఎంపిఓ, ఎపిఎం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కోసం ప్రారంభమైన నిరవధిక దీక్ష

**-దీక్షకు మద్దతు పలికిన బిజెపి**



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్

**న్యాల్‌కల్, జూన్ 19, ప్రభాతవార్త:** మండలంలోని వడ్డి గ్రామం నుంచి మండలంలోని డప్పూర్ గ్రామం వరకు రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు సోమవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో నిరవధిక దీక్షకు పూనుకున్నారు. గ్రామానికి చెందిన యువకులు మొదటి రోజు దీక్షలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. దీక్షా శిబిరాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చింతలగటన సుధీర్‌కుమార్ మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్న వారిని పూలమాలలువేసి సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ వడ్డి నుంచి డప్పూర్ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడం విడ్డూరంగా ఉందని, బంగారు తెలంగాణ అంటున్న ప్రభుత్వానికి వడ్డి నుంచి డప్పూర్ వరకు రోడ్డు లేకపోవడమే బంగారు తెలంగాణనా అని నిలదీశారు. వెంటనే అధికారులు, పాలకులు స్పందించి రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ఉత్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌పాటిల్, నాయకులు ఓంకార్ యాదవ్, మోసిన్ పటేల్, ఉమాకాంత్, వడ్డి గ్రామ యువకులు ఆనందీశ్వర్, ధన్‌రాజ్, అజయ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా న్యాల్‌కల్‌లో రోడ్డు కోసం నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని టిజెఎస్ నియోజకవర్గ ఇంచార్జి మొగుడంపల్లి ఆశప్ప సందర్శించి దీక్షకు మద్దతు పలికారు.

### మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**పాపన్నపేట, జూన్ 19, ప్రభాతవార్త:** గుండెపోటుతో మృతి చెందిన కొత్తలింగాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ముద్ద సాయిలు కుటుంబ సభ్యులను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించారు. ముద్ద సాయిలు మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త లింగాయిపల్లి గ్రామానికి చేరుకుని సాయిలు నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నవీన్, రాణి కిష్టయ్య, ఎంపిటిసి సభ్యులు సరస్వతి వెంకటేశం, నాయకులు వెంకట్, రాములు, పూల్‌సింగ్, బాలరాజు, కిష్టాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరుకాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**రామాయంపేట, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 14 శాతం జనాభా కలిగిన మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రామాయంపేట తహశీల్దార్‌కు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు దేమె యాదగిరి చేతుల మీదుగా వినతి పత్రం అందజేయడం జరిగింది. మున్నూరు కాపులకు ప్రధాన వృత్తి వ్యవసాయం కనుక వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా వ్యవసాయ పనిముట్లు కొనుగోలుకు సాయం అందించాలని, అలాగే కోకాపేటలో కేటాయించిన 5 ఎకరాలలో 5 కోట్ల రూపాయలతో నిర్మించే ఎమ్‌కె టవర్‌నకు నిధులు సరిపోనందున 10 కోట్లకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, చింతల రాములు, చింతల యాదగిరి, ఏసుపాల్, అల్లాడి వెంకటేశం, రామరాజు, శ్రీశైలం, ఎల్లయ్య పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి : జడ్‌పిటిసి

**మునిపల్లి, జూన్ 19, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటాలని మునిపల్లి జడ్పీటిసి మీనాక్షి, మునిపల్లి పిహెచ్‌సి డాక్టర్ సంధ్యారాణి సూచించారు. సోమవారం మండలంలోని ఖమ్మంపల్లి పాఠశాలలో జడ్పీటిసి మొక్కలునాటారు. అలాగే పిహెస్ డాక్టర్ సంధ్యారాణి ఆస్పత్రిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మండలంలో ఘనంగా హరితోత్సవం

**మనూర్, జూన్ 19, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో హరితోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బాదల్‌గావ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగప్ప ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎపిఎం వంశీకృష్ణ, పంచాయితీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్వర్, విఓఏ విజయకుమార్, విఓ లీడర్ లక్ష్మీబాయి, అంగన్‌వాడి టీచర్లు, ఆయలు,ఉపాధి హామి కూలీలు పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

**జహీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని సోమవారం పట్టణంలో మాజీ మంత్రి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెట్టి గీతారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. రాహుల్ గాంధీ బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందరు నోటిని తీపి చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మండల అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ సుజాత, తహెరా బేగం, అత్తర్, నాయకులు నయూమ్, వాజహిత్, జహీర్, బబ్లు నరేస్, సల్మాన్, నగేష్, కృష్ణ, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ జన్మదినాన్ని జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలని వాసులు

## రాజంపేటలోని ప్రభుత్వ భూమిని కాపాడాలి

**సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 19,ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణం పరిధిలోని రాజంపేటలోని ప్రభుత్వ భూమిని రక్షించాలని రాజంపేట డ్రైవర్స్ కాలనివాసులు సోమవారం సంగారెడ్డి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గాలిపోచమ్మగుడి వద్ద ఉన్న సర్వేనెంబర్374లోని ఇరవై గుంటల ప్రభుత్వ భూమిని కొంత మంది వ్యక్తులు కబ్జాచేసి ప్రహరిగోడ నిర్మించారని,దానిని తొలిగించి ప్రభుత్వం స్వాధీనంలోనికి తీసుకొని ప్రజాఅవసరాలకు వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో స్థానికులు శ్రీధర్ మహేంద్ర,వెంకటేష్,వడ్డే వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### సర్వర్ డౌన్‌తో సమస్యలు ఎదుర్కొంటున్నాం

**-రాస్తారోకో నిర్వహించిన బాధితులు**



పాపన్నపేటలో రాస్తారోకో నిర్వహిస్తున్న బాధితులు

**పాపన్నపేట, జూన్ 19, ప్రభాతవార్త:** సర్వర్ డౌన్ కారణంగా సర్టిఫికెట్లను సకాలంలో అందుకోలేకపోతున్నామని ఆరోపిస్తూ ఆయా గ్రామాల లబ్దిదారులు సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో తహసీల్దార్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించారు. బిసి కులవృత్తుల వారికి 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని, అందుకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించిన విషయం విధితమే. ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకునేందుకు కుల, ఆదాయ, నివాస దృవీకరణ పత్రాలు అవసరం, ఆయా దృవీకరణ పత్రాలు పొందేందుకు మీ-సేవా కేంద్రానికి చేరుకుంటే సర్వర్ డౌన్ అంటూ నిర్వాహకులు చేతులెత్తేస్తున్నారని బాధితులు మదన పడుతున్నారు. ధరఖాస్తు చేసుకునే సమయం దగ్గర పడుతున్నా సర్టిఫికెట్లు అందకుంటే ఎలాగని ఆయా గ్రామాల బాధితుల ఆగ్రహించి సోమవారం తహసీల్ కార్యాలయం ముందు నిరసనకు దిగి రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న పాపన్నపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను నచ్చచెప్పి రాస్తారోకోను విరమించేలా చేశారు.

## లక్ష్మారెడ్డి మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**-నివాళులర్పించిన ఎమ్మెల్య, మాజీ ఎమ్మెల్యే, నేతలు**

**జహీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** జహీరాబాద్ మాజీ ఎంపిపి అధ్యక్షులు దాసరి లక్ష్మారెడ్డి అకాల మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్, బిఆర్ఎస్ నేతలు విచారం వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డి రైలు ప్రమాదంలో వికారాబాద్ జిల్లాలో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. లక్ష్మారెడ్డి దశదినకర్మను పురష్కరించుకుని పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మారెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మైనార్టీ కమీషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ భర్త జైపాల్‌రెడ్డి, నాయకులు మంకాల్ సుభాష్, జి.గుండప్ప,నామరవికిరణ్, పాండురంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతమ్‌లో పిఎఫ్‌ఎంఎ వర్క్‌షాప్ ప్రారంభం

**పటాన్‌చెరువు, జూన్ 19, ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఫిజిక్స్ ఆఫ్ ఫ్లూయిడ్స్, మెథడ్స్ అండ్ అప్లికేషన్స్' (పీఎఫ్ఎంఎ- పార్ట్-4) మూడు రోజుల కార్యశాలను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఐటీ ఖరగ్‌పూర్‌లోని ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ పూర్వ డీన్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ ఈ కార్యశాల నిర్వహణ ముఖ్యోద్దేశాన్ని వివరించారు. ఇందులో భాగంగా తాము కొన్ని ఆధునాతన సాంకేతికతలను సదస్సులకు పరిచయం చేయాలనుకుంటున్నట్టు చెప్పారు. మెరుగైన సింథటిక్ పద్ధతులు, సాంకేతిక రచన, పత్ర సమర్పణ మెళకువలను కూడా నేర్పిస్తామన్నారు. ఈ పీఎఫ్ఎంఎ పార్ట్-4 కార్యశాల ఈ సిరీస్‌లో చివరిదని, దీనిని సదస్యులంతా సద్వినియోగం చేసుకుని, సొంతంగా ప్రయోగాలు చేయమని ఆయన ప్రోత్సహించారు. ఎన్నో కష్టనష్టాలు, కరోనా వంటి మహమ్మారి నేపథ్యంలో కూడా వరుసగా నాలుగు కార్యశాలలను నిర్వహించిన గీతం గణిత శాస్త్ర విభాగం అధ్యాపకులను ఆయన బహుదా ప్రశంసించారు. తొలుత, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మాతహర్ రెజా సభకు స్వాగతం పలికి, దాని లక్ష్యాలను వివరించారు. చివరిగా వందన సమర్పణ చేశారు. కార్యశాల నిర్వాహకుడు ప్రొఫెసర్ నార్ల వంశీకృష్ణ మాట్లాడుతూ తాము విధానాలు, పత్ర సమర్పణ మెళకువలు, దానిపై వచ్చిన వ్యాఖ్యలను సమీక్షించడం అనే9 రెండు అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ సిరీస్‌లో చివరిదైన ఈ మూడు రోజుల కార్యశాలలో చురుకుగా పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని సమస్యులను అభ్యర్థించారు. ఈ ప్రారంభోత్సవంలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి దాదాపు 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. బుధవారం వరకు ఈ వర్క్‌షాప్ కొనసాగనుంది.



మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎంఈఓ

### పాఠశాలలో మొక్కలు నాటిన ఎంఈఓ శ్రీనివాస్

**ఝరాసంగం, జూన్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలను సోమవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ సందర్శించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమాన్ని పురష్కరించుకుని పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జిపిఎ సాధించిన విద్యార్థులను ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు భి శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్



తంగడపల్లిలో మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట, జూన్ 19, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని సదాశివపేట పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. తంగడ్‌పల్లిలో నిర్వహించిన హరితోత్సవంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ చింత ప్రభాకర్ పాల్గొని మొక్కలు నాటారు. చింత ప్రభాకర్‌ను గ్రామస్థులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ గాండ్ల సరస్వతి సిద్దన్న, ఉపసర్పంచ్ మడివాలస్వామి, ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ విజయేందర్‌రెడ్డి, ఎంపిడిఓ పూజ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఆరిఫోద్దిన్, ఎంపిఓ నారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నర్సింలు, హన్‌మంత్‌రెడ్డి, సలావుద్దీన్, సంగమేశ్వర్, అశోక్, నర్సింలు, కరుణాకర్, జగదీశ్వర్, నిజాముద్దీన్, మిట్టప్ప పంతులు, సత్యనారాయణ, శ్రీశైలం పాల్గొన్నారు.

### మొగుడంపల్లిలో ఘనంగా హరితోత్సవం



మొగుడంపల్లి ట్రైబల్ హాస్టల్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం

**జహీరాబాద్(మొగుడంపల్లి), జూన్ 19, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని మొగుడంపల్లిలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ట్రైబల్ బాలికల హాస్టల్‌లో సర్పంచ్ పి సుగుణమ్మ ఆధ్వర్యంలో వసతి గృహం ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామంలోని గిరిజన బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో, గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటిసి అరుణ విజయమోహన్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు మక్సూద్, మండల ప్రత్యేక అధికారి మురళి, తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, ఎంపిడిఓ మహేష్, ఎంపిఓ సంజయ్, ట్రైబల్ హాస్టర్ ప్రిన్సిపాల్ స్రవంతి, పంచాయితీకార్యదర్శి మల్లేష్‌గౌడ్, అంగన్‌వాడి, ఐకెపి, ఆశావర్కర్లు, విద్యార్థులు, పిహెచ్‌సిలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ శంకర్, పిహెచ్‌సి డాక్టర్ సీతారామరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎంపిడిఓ శంకర్

**అల్లాదుర్గం, జూన్ 19, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా అందుకోసం ప్రజలు కృషి చేయాలని ఎంపిడిఓ శంకర్ అన్నారు. సోమవారం హరితోత్సవం సందర్భంగా అల్లాదుర్గం కాగితంపల్లి, చేవెళ్ల గడ్డ, పెద్దాపూర్, ముస్లాపూర్ తదితర గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గంలో సర్పంచ్ అంజియాదవ్, ఎంపిటిసి దశరథ్, అల్లాదుర్గ ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, కాగితంపల్లిలో సర్పంచ్ బేతయ్య, ముస్లాపూర్‌లో టేక్మాల్ మల్లేశం, సెక్రెటరీ శ్రీనివాస్, ఆయా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### తారా కళాశాలలో హరితోత్సవం

**సంగారెడ్డి టౌన్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, హోప్, విత్ యు ఆర్గనైజేషన్‌ల అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్ తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షిస్తూ చెట్లుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెట్ల పెంపకంతో సమాజానికి ఒనగూరు ప్రయోజనాలపై ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం ప్రవీణ, అధ్యాపకులు డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్దులు, డాక్టర్ పద్మజ, డాక్టర్ అభిజిత్, శివదీప్తి, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.